
GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 7 | సంచిక : 365 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 15-07-2025 | పేజీలు : 2

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు



**టీ మీడియా, జులై 14: అమరావతి:**
గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్‌గజపతిరాజునియమితులయ్యారు. మూడు రాష్ట్రాలకు గవర్నర్‌లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు (సోమవారం) ఉత్తర్వులు జారీ చేశారు. హర్యానా గవర్నర్‌గా ఆషింకుమార్ ఘోష్ గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవిందర్ గుప్తాలనుకేంద్రం నియమించింది. విజయనగరానికి చెందిన అశోక్ గజపతి రాజు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో యాక్టివ్ మెంబర్‌గా ఉన్నారు. గతంలో ఆయన కేంద్రమంత్రిగా పనిచేశారు. తాజాగా ఆయనను గోవా గవర్నర్‌గా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక హర్యానా గవర్నర్‌గా ప్రస్తుతం బండారు దత్తాత్రేయ కొనసాగుతూ వచ్చారు. తాజాగా ఆయన స్థానంలో కొత్త గవర్నర్‌గా ఆషింకుమార్ ఘోష్‌ను నియమించారు. ఆషింకుమార్ ప్రొఫెసర్‌గా ఉన్నారు.

# నీరు తేవడమంటే...

## గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదు

- మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా
- బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులు లేతెరిచారు
- తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






**టి మీడియా, జూలై 14, నల్గొండ బ్యూరో:**
బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి..గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.
అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు అంటే పేద వారి ఆత్మగౌరవం.. గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలి తీర్చే ఆయుధమే రేషన్ కార్డు అని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు.రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పామని.. ఈ హామీని తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

### జగదీష్‌రెడ్డికి సీఎం కౌంటర్

మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు.సొంత మండలానికి తహసీలధర్, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగుతున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ పంపిణి చేస్తున్నట్లు వివరించారు.
కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు.



## కృష్ణానది నీరు సమృద్ధిగా వినియోగం

- డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క
- నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ ద్వారా నీటిని విడుదల



**టీ మీడియా, జులై 14,కూసుమంచి:**
కృష్ణా నది నీటిని తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా వినియోగించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం., రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, కూసుమంచి మండలంలో సోమవారం పర్యటించి, పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ లాల్ బహదూర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు ఖరీఫ్ సాగుకు సాగు నీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూలి నాగార్జున సాగర్ జోన్ 2, పాలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగునీరు నేడు విడుదల చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ రంగం, విద్యుత్, బహుళ సార్థక ప్రాజెక్టులకు మన ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ హయంలో చేసిన అసంబద్ధ చర్యల కారణంగా మనకు నష్టం వాటిల్లిందని, కృష్ణ, గోదావరి నదులలో మన వాటా సాధన, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు వద్ద రాయలసీమ నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ ప్రాజెక్టు జోన్ 1, 2 ప్రాంతాలు ఇబ్బందులకు గురి అవుతాయని పదే పదే అప్పటిలో చెప్పినప్పటికి గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఏపి ప్రభుత్వం శ్రీశైలం నుంచి రోజుకు 11 టిఎంసీల నీరు తరలించేందుకు నిలువ ప్రాజెక్టుల నిర్మాణానికి గత ప్రభుత్వం సహకరించిందని డిప్యూటీ సీఎం ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తూ ముందుకు పోతున్నామని అన్నారు. కృష్ణ నది పై పెండింగ్ ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా,కోయిల్ సాగర్, పాలమూరు రంగారెడ్డి ఎస్.ఎల్.బీ.సీ. వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు నూతనంగా నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు ప్రభుత్వం నిర్మిస్తుందని, కృష్ణా నదిలో వీలైనంత మేరకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ఏడాది వచ్చిన భారీ వరదల కారణంగా పాలేరు లోని

మిగతా 2లో...

## తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ

**ఏర్పాట్లు చేసిన కేంద్ర జలశక్తి శాఖ**



**టి మీడియా, జూలై 14, ఢిల్లీ:**
తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఇరు ప్రాంతాల ముఖ్యమంత్రులతో సమావేశానికి ఆహ్వానం పంపింది. ఈనెల 16న మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఢిల్లీలోని శ్రాంశక్తిభవన్ వేదికగా నిర్వహించనున్న సమావేశానికి వచ్చేందుకు వీలవుతుందో? లేదో తెలపాలని సీఎంలను కోరింది.

**వీలవుతుందో లేదో చెప్పండి**
ఆంధ్రప్రదేశ్? ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు, ఎల్లుండి ఢిల్లీలో పర్యటించనున్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి 16,17 తేదీల్లో ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. ఇద్దరు సీఎంలు 16వ తేదీన ఢిల్లీలోనే ఉండనున్న నేపథ్యంలో సమావేశానికి రావడానికి వీలయ్యేదీ, లేనిదీ తెలియజేయాలని కేంద్ర జలశక్తి శాఖ సమాచారం పంపింది. చర్చించాల్సిన అంశాల అజెండా వివరాలను ముందుగానే తమకు అందించాలని సూచించింది.

**కరువు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్**
ఈ ఏడాది ఫిబ్రవరి 20న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమైన సీఎం చంద్రబాబు పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు పూర్తి ప్రతిపాదనలను వివరించారు. 200 టీఎంసీల వరద నీటిని పోలవరం నుంచి బనకచర్లకు పంపేందుకు లింక్ కెనాల్ ఏర్పాటు తదితర వివరాలను చర్చించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఆంధ్రప్రదేశ్? కరువు రహిత రాష్ట్రంగా మారుతుందని చెప్పారు.

**కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలి**
అయితే పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో తెలంగాణ పార్టీలు, నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర జలశక్తి మంత్రి వద్ద జరగనున్న సమావేశానికి ఎంతో ప్రాధాన్యం ఏర్పడనుంది. మరోవైపు కృష్ణా, గోదావరిలో వాటాల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలు పరిరక్షించుకోవాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్, సాగునీటి శాఖ అధికారులకు సూచించారు.

**మంత్రి ఉత్తమ్ లేఖ**
గతంలో జరిగిన అన్యాయానికి శాశ్వత పరిష్కారాలు సాధించాలన్నారు. ఈనెల 16న ఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రితో సమావేశమై నీటి వాటాల సాధన, ప్రాజెక్టులకు

మిగతా 2లో...




## లోక్‌సభలో కొత్త అటెండెన్స్ వ్యవస్థ

### ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే అమలు

**టి మీడియా, జూలై 14, ఢిల్లీ :**
వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో నూతన అటెండెన్స్ వ్యవస్థను అందుబాటులోకి రానుంది. ఈ మేరకు కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు లోక్?సభ వెల్లడించింది. కొత్త నిబంధనల ప్రకారం ఇకపై లాబీలో కాకుండా సభ్యులకు కేటాయించిన సీటు వద్దే హాజరు వేయాల్సి ఉంటుందని వివరించింది. కొన్ని సార్లు లాబీలు ఎంపీలతో నిండి ఉంటాయని, ఇలాంటి సందర్భాల్లో సమయం ఆదా అవుతుందని పేర్కొంది. ఇంకా కొంత మంది ఎంపీలు లాబీలోనే అంటెండెన్స్ వేసి కార్యకలాపాల్లో పాల్గొనకుండా వెళ్లిపోతున్నారని తెలిపింది. ఈ కొత్త అటెండెన్స్ వ్యవస్థను ప్రవేశపెట్టేందుకు స్పీకర్? ఓం బిర్లా ఆసక్తి చూపుతున్నారని అధికార వర్గాలు తెలిపాయి. అయితే కొంత కాలం పాటు ఎంపీలకు అలవాటు అయ్యే వరకు పూర్వం లాగే లాబీలోనూ అటెండెన్స్ పద్ధతి కొనసాగుతుందని వివరించాయి.
పార్లమెంట్?ను పేపర్?లెస్? మార్చే ప్రయత్నాల్లో అటెండెన్స్?ను కూడా డిజిటల్? పద్ధతిలోకి మారుస్తామని గతేడాది స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఇందులో భాగంగా మంత్రులు, ప్రతిపక్ష నేత హాజరులో సంతకం చేయాల్సిన అవసరం ఉండదని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల సమయంలో రోజువారీ భత్యాలను పొందేందుకు సభ్యులు తమ హాజరును గుర్తించాల్సి ఉంటుంది. ఎంపీలు సభలో, చర్చల్లో ఎంత సమయం పాల్గొన్నారనే విషయం తెలుసుకునేందుకు హాజరును లెక్కిస్తారు.

**జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు పార్లమెంటు వర్షాకాల సమావేశాలు**
కాగా, పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు సాగనున్నాయి. ఈ ప్రతిపాదినకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృష్ట్యా ఆగస్టు 13,14 తేదీల్లో సమావేశాలు ఉండవు అని రిజిజు వివరించారు. వర్షాకాల పార్లమెంట్ సెషన్? నేపథ్యంలో జులై 19న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

**కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు అవకాశం**
ముందుగా ఈ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 12తో ముగియనున్నట్లు పేర్కొంది. కానీ ఇప్పుడు మరో వారం రోజుల పాటు పొడిగిస్తూ నిర్ణయించింది. ప్రభుత్వం ముఖ్యమైన బిల్లులను ప్రవేశపెట్టేందుకు భావిస్తోంది. అందులో అణుశక్తి రంగంలో ప్రైవేటు సెక్టర్? ప్రవేశాన్ని అనుమతించే చట్టాలతో పాటు సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్, అటామిక్ ఎనర్జీ చట్టంలో సవరణలు



## 4 విమానాశ్రయాలకు రూ.1000 కోట్ల రుణం

### ఏపీఏడీసీకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం

**టి మీడియా, జూలై 14,అమరావతి బ్యూరో :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటినుంచి అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఏపీ బ్రాండ్ ఇమేజ్?ను తిరిగి తెచ్చేందుకు రాజధాని అమరావతితో పాటు రోడ్లు, రైలు, వాయు మార్గాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. తాజాగా రాష్ట్రంలో కొత్తగా 4 విమానాశ్రయాల అభివృద్ధికి వెయ్యి కోట్ల రుణం తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్?కు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హడ్కో ద్వారా తీసుకోనున్న వెయ్యి కోట్ల రుణానికి ప్రభుత్వం హామీ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్

మిగతా 2లో...

## గోడ దూకి శ్మశానవాటికకు సీఎం

### ముఖ్యమంత్రినే అడ్డుకున్న పోలీసులు



వివరాలు 3లో...

## తల్లిని చెట్టుకు కట్టేసి కొట్టారంటూ

3లో...

# యాంత్రిక, నిర్వహణ సమస్యలు లేవు

- **ఎయిర్ఇండియా**

**టీ మీడియా, జులై 14:**
ఎయిర్ఇండియా విమాన ఘటనకు సంబంధించిన ఎఎఐబి ప్రాథమిక నివేదికలో ఇంజిన్ లేదా ఎయిర్క్రాఫ్ట్లో ఎలాంటి యాంత్రిక, నిర్వహణ సమస్యలు లేవని ఎయిరిండియా సి ఇ ఓ కాంప్బెల్ విల్సన్ వెల్లడించారు. ఇంధన నాణ్యతలో ఎటువంటి సమస్య లేదనీ టేకాఫ్ రోల్లో ఎటువంటి అసాధారణత లేదని చెప్పారు. పైలట్లు వారి తప్పనిసరి ప్రీ-ఫ్లైట్ బ్రీత్ అనలైజర్లో ఉత్తీర్ణులయ్యారనీ, వారి వైద్య స్థితికి సంబంధించి ఎటువంటి పరిశీలనలు లేవని పేర్కొన్నారు. ఎయిరిండియా ఉద్యోగులను రాసిన ఓ లేఖలో కాంప్బెల్ విల్సన్ ఈ విషయాన్ని పేర్కొన్నారు.తుది నివేదిక సమర్పించే వరకు అనేక కొత్త ఊహాగానాలు వస్తూనే ఉంటాయని చెప్పుకొచ్చారు. గత 30 రోజులుగా అనేక ఆరోపణలు, పుకార్లు వ్యాపించాయని తెలిపారు. విమాన ఘటనకు సంబంధించి జరిగిన తప్పుడు ప్రచారాన్ని తోసిపుచ్చారు. మరణించినవారి కుటుంబాలకు, గాయపడిన వారికి అండగా ఉండడంతో పాటు వినియోగదారులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందిచడమే తమ లక్ష్యమని తెలిపారు. సమగ్రమైన విచారణ కోసం దర్యాప్తు సంస్థలతో ఎయిర్?ఇండియా సహకరిస్తుందని తెలిపారు.



### కాక్పిట్లో ఇవే పైలట్ల ఆఖరి మాటలివే

ఎయిర్?ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించి ఇటీవల ఎయిర్క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో-ఎ ఎ ఐ బి 15 పేజీల ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్లు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్, మరో పైలట్ను ప్రశ్నించాడని రిపోర్ట్లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు పేర్కొంది. కాక్పిట్లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఎ ఎ ఐ బితెలిపింది.

### పైలట్లపై ఆరోపణలను ఖండించిన ఐసీపీఏ

మరోవైపు అహ్మదాబాద్లో కూలిపోయిన ఎయిరిండియా విమాన పైలట్లపై వస్తున్న వార్తలపై ఇండియన్ కమర్షియల్ పైలట్స్ అసోసియేషన్ (ఐసీపీఏ) స్పందించింది. తాము తీసుకున్న శిక్షణకు అనుగుణంగా బాధ్యతాయుతంగా వ్యవహరించారని స్పష్టం చేసింది. సవాళ్ల సమయంలోనూ వారు సరిగానే వ్యవహరించారని, ఊహాగానాలతో వారిపై నిందలు వేయొద్దని అభిప్రాయపడింది. తుది నివేదిక వచ్చే వరకూ ఎటువంటి ఊహాగానాలను అంగీకరించబోమని చెప్పింది. అలాంటి ప్రచారాన్ని ఖండించాల్సిందేనని ఐసీపీఏ స్పష్టం చేసింది. విమానంలోని పైలట్ ఒకరు ఆత్మహత్యకు పాల్పడటంవల్లే ప్రమాదం జరిగిందని కొందరు చేస్తున్న ఆరోపణలను తప్పుబట్టింది. వీరితో పాటు ఎయిర్లైన్ పైలట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏఎల్పీఏ) కూడా స్పందించింది. ఎయిర్?ఇండియా విమాన ప్రమాదంపై జరుగుతున్న దర్యాప్తులో తాము భాగం కావాలని కోరుకుంటున్నామని వెల్లడించింది. అందుకుగల చట్టపరమైన అవకాశాలను పరిశీలిస్తున్నామని వివరించింది.ఇదే అంశంపై విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) మాజీ అధిపతి అరబిందో హాండా కీలక వ్యాఖ్యలు చేశారు. అహ్మదాబాద్లో ఎయిర్?ఇండియా విమాన ప్రమాదం మీద వచ్చిన ప్రాథమిక దర్యాప్తు నివేదికతోనే పైలట్ల పాత్రపై నిర్ధారణకు రావడం తొందరపాటే అవుతుందని తెలిపారు. తుది నివేదిక మాత్రమే కచ్చితమైన కారణాన్ని వెల్లడించగలదని అభిప్రాయపడ్డారు. దర్యాప్తును పారదర్శకంగా, పక్షపాతం లేకుండా పూర్తి చేయడానికి ఏఏఐబీని అనుమతించాలని సూచించారు. ఏఏఐబీలో ఉన్నప్పుడు 100కుపైగా విమాన ప్రమాదాలపై దర్యాప్తును నిర్వహించారు.

# పాఠశాలలో ఐఐటి తరగతులు ప్రారంభం

**టీ మీడియా, జులై 14, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్ పాఠశాలను స్థాపించి 35 సంవత్సరాలు గడుస్తున్న నాటినుండి నేటి వరకు విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు ఆంగ్ల విద్య బోధనలో వెలుగులను అందించడం జరిగింది.అలాగే పదవ తరగతిలో జిల్లా స్థాయి ఉత్తమ మార్కులను అందించి తిరుగులేని ఫలితాలను అందించినదని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.నేడు విద్యారంగంలో వస్తున్న నూతన మార్పులను అందిపుచ్చుకుంటూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే ఐఐటీ నిట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలనే ఉద్దేశంతో మా పాఠశాలలో 6వ.తరగతి నుండి 9వ.తరగతి విద్యార్థులకు ఐఐటి క్లాసులను ఉచితంగానే ఎలాంటి ఐఐటి ఫీజు లేకుండానే అందించడం జరుగుతున్నది అని నేడు ఐఐటి క్లాసులు ప్రారంభించిన పాఠశాల ప్రిన్సిపాల్ లత,గంగాధర్,వి.పి.అభిలాష, ఐఐటి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు సతీష్ కుమార్,రాజశేఖర్, నౌపన్, వెంకటేష్, రుచి, రాదామని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఐఐటి అనేది ఇతర ఇంజనీరింగ్ కళాశాలలకు ప్రవేశం పొందడానికి,జెఈఈ అనే ప్రవేశ పరీక్ష ద్వారా నిర్వహించబడుతుంది.ఈ పరీక్ష ఫలితాలలో కూడా మా పాఠశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించేలా తల్లిదండ్రుల,విద్యార్థుల ఆశయ సాధనకై మా పాఠశాల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలలో రాణించడానికి పునాదిగా వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి నేటి నుండే మా పాఠశాల విద్యార్థులకు ఉచితంగానే ఐఐటీ క్లాసులను ప్రారంభించడం జరిగినది. విద్యార్థులకు ఉచితంగానే ఐఐటీ క్లాసులను అందిస్తున్నందుకు ఆనందంగా ఉందని,కావున పాఠశాల విద్యార్థులు ఇట్టి ఐఐటి క్లాసులను శ్రద్ధగా విని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో ముందుండాలని, వారి భవిష్యత్తు బంగారుమయం కావాలని ప్రిన్సిపల్ తెలియజేశారు.




# ఐదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

**టీ మీడియా, జులై 14:చౌటుప్పల్:**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తుప్రాన్పేటలో విషాదం చోటుచేసుకున్నది. జ్యోతీబా పూలే హాస్టల్ భవనంపై నుంచి దూకి ఐదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది. మహబూబ్నగర్ జిల్లాకు చెందిన సంధ్య తూప్రాన్పేటలోని జ్యోతీబా పూలే గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నది. ఇంటీవలే ఇంటికి వెళ్లిన సంధ్య.. ఆదివారమే గురుకులానికి వచ్చింది. సోమవారం ఉదయం హాస్టల్ భవనం నాలుగో అంతస్థు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. హాస్టల్లో ఉండటం ఇష్టం లేక బలవన్మరణం చెందినట్లు సమాచారం. కాగా, ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.



# రోడ్డుపై అడ్డంగా కాలువలు

- **పాలకులుసమాధానం చెప్పాలి**
- **అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ సతీష్ యాదవ్**

**టీ మీడియా, జులై 14, వనపర్తి బ్యూరో :**
రోడ్డు విస్తరణ లో భాగంగా రెండు సంవత్సరాల క్రితం వనపర్తి పాత బజారులో పేదలు గుడులను, దర్గాలను స్వచ్ఛందంగా తీసుకుంటే, కోటీశ్వరులు మాత్రం ఎమ్మెల్యేకి సన్మానాలు చేసి తీసివేసిన కాంపౌండ్ గోడలు కట్టుకున్నారు. ఇదేమి విడ్డూరం. వెడల్పు చేయాల్సిన రోడ్డుపై అడ్డంగా కాలువలు నిర్మించారు ఇదేమి పాలనా పాలకులు అని ప్రశ్నిస్తున్న ప్రజలకు సమాధానం చెప్పాలి. సోమవారం ఉదయము పాత బజారులోని రామాలయం ముందు రోడ్డుకు అడ్డంగా కట్టిన కాలువను పరిశీలించిన ఐక్యవేదిక నాయకులు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీష్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ గాంధీచౌక్ నుండి గోపాలపేట రోడ్ లో పేదల ఇళ్లు,పేదల గుళ్ళు,దర్గాలు, పేద ఆర్యవైశుల ఇళ్లను కూడా తొలగించారు వారు రోడ్డున పడ్డారు. ఆర్యవైశ్యుల ఫంక్షన్ హాల్ కాంపౌండ్ కూడా తొలగించారు. కానీ ఎలక్షన్ తరువాత ఎమ్మెల్యే కి సన్మానం చేసిన వెంటనే కాంపౌండ్ ను కట్టేశారు. చూసిన అందరూ ముక్కు పై వేలు వేసుకున్నారు. ఎమ్మెల్యే ఈ అపనిందలు మీపై వేసుకోకుండా చూడాలని, మీ వెంబడి ఉండే కొందరి నాయకుల ప్రోద్భలంతో ఇదంతా చేస్తున్నారనీ ప్రజలు అంటున్నారు వెంటనే ఫంక్షన్ హాల్ తొలగించి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి గర్భగుడి ముందు నుండి తొలగించి రోడ్డు వెడల్పు చేయగలరు. ప్రజలందరూ ఒకటే అందరికీ ఒకే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, రాజనగరం రామస్వామి, రాజనగరం రవి, కురుమూర్తి, నాగరాజు, పాత బజార్ వాసులు పాల్గొన్నారు.






# విద్యార్థికి న్యాయం జరిగే వరకు పోరాటం

**టీ మీడియా, జులై 14, వనపర్తి బ్యూరో :**
ఎన్ఎస్యుఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి, ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి ఆదేశాల మేరకు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌక్ లో ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో బాలికల విద్యార్థిలతో సౌమ్యశ్రీ కి జరిగిన అన్యాయం పట్ల నిరసన తెల్పడం జరిగింది .ఎన్ఎస్యుఐ నాయకులు శ్రీకాంత్ మాట్లాడుతూ సంఘటన జరగడానికి గల ముఖ్య కారణం ఫకీర్ మొహం విశ్వ విద్యాలయం యాజమాన్యం, అక్కడి పోలీస్ ల నిర్లక్ష్యం మే కారణం . సౌమ్యశ్రీ కి న్యాయం జరిగే వరకి ఎన్ఎస్యుఐ పోరాడుతానే ఉంటుందని ప్రధానమంత్రి నరేద్రమోదీ దిష్టి బొమ్మ దగ్నం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ జిల్లా నాయకులు బి శ్రీకాంత్,గంధం కుమార సంగక్కర, శేషాంక్ సాగర్ , మహేందర్ సింగ్ కార్తీక్ , అనిల్ కుమార్, ఎంజి నబిల్, జానకి రాముడు యాదవ్,కేశవ కుమార్,లోకేష్, మూడవత్ సిద్ధార్థ , సూర్యవంశం శివ, కిరణ్,నరేష్ యాదవ్ పసుల శివ, బాలిక విద్యార్థులు పాల్గొనడం జరిగింది .

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల హామీ ఎప్పుడు నెరవేరుస్తారు

**టీ మీడియా, జులై 14, వనపర్తి బ్యూరో :**
జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి వెంటనే నెరవేర్చాలని ప్రజా నాయకుడు దయానంద్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకంగా కొనసాగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర గడిచిన ఇంతవరకూ ఆ ఊసే ఎత్తడం లేదని ఇది సరైన పద్ధతి కాదని మండిపడ్డారు.



# అవార్డుకు దరఖాస్తు గడువు పోడగింపు

- **విద్యాశాఖ అధికారి డి.మాధవి**

**టీ మీడియా,జూలై 14, పెద్దపల్లి :**
జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి, అందించనున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు గడువు జూలై 17 వరకు పోడగించడం జరిగిందని, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని సమస్త యాజమాన్యములలోని ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులకు 2025-26 విద్యా సంవత్సరమునకు గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందుటకు గాను జూలై 17 లోపు ఆన్ లైన్ వెబ్ సైట్ లో నమోదు చేసుకోని అట్టి (3) ప్రతిపాదనలను సంబంధిత ధృవపత్రాలతో జిల్లా విద్య శాఖాధికారి కార్యాలయం, పెద్దపల్లిలో సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# నీటిని వాడే విధానం తెలియని నాయకులు అధికారులు

**టీ మీడియా. జులై 14 .చిన్నచింతకుంట**
ఎగువ రాష్ట్రాల నుంచి వచ్చిన వరదలు జూరాల ను నింపిన కూడా మన అధికారులు మాత్రం వచ్చిన జలాలను ఉపయోగించుకునే పరిస్థితి లేద ని చిన్నచింతకుంట బిజెపి కార్యాలయ ప్రెస్ మీట్ లో బీజేపీ జిల్లా నాయకులు నంబి రాజు మరియు కుర్వ రమేష్ లు ఆవేదన వ్యక్తం చేశారు.జూరాల కు వరదలు వచ్చి 50 రోజులు కావడం జరిగింది.మన మండలం లోని పర్దీపూర్ రిజర్వాయర్ ను నింపి దాని ద్వారా ఊక చెట్టి వాగులోకి వదలాల్సి ఉండగా ఇంతవరకు వదలలేదు. ఊక చెట్టి వాగు పై ఆధారపడి న సాగు నీరు త్రాగు నీరు లేక రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.వచ్చిన వరద జలాలను సరైన సమయంలో మనం వాడుకోలేనీ అసమర్ధ అధికారగణం పై చర్యలు తీసుకోవాలని మండల బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తున్నది.రెండు మూడు రోజుల్లో ఊక చెట్టి వాగు లోకి నీరు వదలాలని లేని పక్షంలో లో సీసీ కుంట %ఉ%దేవర కద్ర మండలాల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో రైతుల పక్షాన లాల్కోట క్రాస్ రొడ్డు లేదా సీసీ కుంట తహసీల్ కార్యాలయం దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు .ఈ ప్రెస్ మీట్ లో బీజేపీ జిల్లా కార్య వర్గ సభ్యులు నరసింహ యాదవ్,జలీల్, లంకా ల రవి,వికాస్ నరసింహ, బుక్క మైను,మధు పాల్గొన్నారు.





# ధర్నాకు సంఘీభావం తెలిపిన దయానంద్

**టీ మీడియా, జులై 14, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర బీసీ. ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆహ్వానం మేరకు ధర్నాకు సంఘీభావం తెలిపినదయానంద్ ముదిరాజ్. వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఫ్రీ బస్ లను కేటాయించాలని నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఆహ్వానం అందుకున్న దయానంద్ ముదిరాజ్ మద్దతు ప్రకటించారు.ప్రజల సమస్య ను నెరవేర్చుట కోసం పార్టీ లు చూడం, నాయకులను చూడ%శ% అందరితో సన్నిహితంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ సభ్యులు బంకల ఎల్లయ్య ,వీరపాగ రామక్రిష్ణ , శివ , నక్క రాములు యాదవ్, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.



# జెన్ కో సి.ఎం.డిని కలిసిన శాసనసభ్యులు

**టీ మీడియా,జూలై 14, గోదావరిఖని :**
హైదరాబాద్. 1X800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ పనులను త్వరితగతిగా పనులను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని,జెన్ కో సి.ఎం.డి న కోరిన ఎమ్మెల్యే ఎం ఎస్ ఠాగూర్,తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిని మరింత బలోపేతం చేయడంలో భాగంగా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ సోమవారం జెన్కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. హరీష్ ని హైదరాబాద్ లోని జెన్ కో ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.

# హత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురికి రిమాండ్

**టీ మీడియా, జులై 14, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కొత్త తిమ్మాపూర్ లోని దుర్గం వెంకటేష్ ,అదే గ్రామానికి చెందిన కొమ్ము సంతోష్ అనే ఇద్దరు వ్యక్తులు గతంలో ట్రక్టర్ల విషయంలో చాలాసార్లు గొడవలు పెట్టుకున్నారు.పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని వెంకటేష్ ,సంతోష్ కు ఫోన్ చేసి ఇంటికి రమ్మని సంతోష్ పైన వెంకటేష్ కుటుంబ సభ్యులు ముగ్గురు కత్తితో,కర్రతో దాడి చేసి చంపే ప్రయత్నంచేశారని తెలిపారు. అందులో దుర్గం వెంకటేష్ తండ్రి రాయపోషం,తల్లి శారద లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి మంచిర్యాల కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని ఆర్కెపి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.




# 4 విమానాశ్రయాలకు రూ.1000 కోట్ల రుణం

**(మొదటిపేజీ తరువాయి..)**
విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్రప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదిస్తూ ఆదేశాలిచ్చింది.కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, అమరావతి విమానాశ్రయాల అభివృద్ధి కోసం ఈ రుణాన్ని వినియోగించనున్నారు. భూసేకరణ, మౌలిక సదుపాయాల ఖర్చులు, వయబులిటీ గ్యాప్ ఫండ్, అత్యవసర వినియోగం కోసం రుణాన్ని వినియోగించుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర మౌలిక సదుపాయాలు,పెట్టుబడి విభాగం కార్యదర్శి ఎన్. యువరాజ్ ఆదేశాలు జారీ చేశారు.

**7 కొత్త ఎయిర్ పోర్టులు**
రాష్ట్రంలో ప్రస్తుతం 7 విమానాశ్రయాలు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం విమానాశ్రయాలను ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. కర్నూల్ ఎయిర్పోర్టు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉండగా పుట్టపర్తిలో ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్ ఉంది. వీటికితోడు భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధమవుతోంది. అయితే పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరో 7 కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.అందులో భాగంగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జునసాగర్, తుని-అన్నవరం, ఒంగోలులో నూతన ఎయిర్పోర్టులను నిర్మించేలా ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ మేరకు ఎయిర్పోర్టుల విస్తరణ, నిర్మాణం, కొత్త విమానాశ్రాయాల కట్టడంపై ఇప్పటికే సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అందులో భాగంగా నేడు కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, అమరావతి విమానాశ్రయాల అభివృద్ధి కోసం వెయ్యి కోట్ల రుణం తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్?కు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. మరోవైపు ఏపీలో రెండు గ్రీన్ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణానికి సర్కార్ సన్నాహాలు ప్రారంభించింది. వీటిలో ఒకటి రాజధాని అమరావతిలో కాగా, మరొకటి శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటు చేయాలని సంకల్పించింది. ఇందుకు సంబంధించి ప్రీ-ఫీజిబిలిటీని పరిశీలించేందుకు సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదిక (టీఈఎఫ్ఆర్) రూపొందించేందుకు కన్సల్టెంట్ల నియామకానికి ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీ) టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి చ్టేసింది. అమరావతి అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు ఏ ప్రాంతం అనుకూలమో కూడా కన్సల్టెన్సీ సంస్థే సూచించాలని నిబంధనల్లో తెలిపింది.శ్రీకాకుళం జిల్లాలో విమానాశ్రయాన్ని ఈశాన్య దిశలో, నగరానికి 70 కిలోమీటర్ల దూరంలో, సముద్ర తీరానికి సమీపంలో నిర్మించనున్నట్లు ఏపీఏడీసీ వివరించింది. ఈ రెండు ఎయిర్?పోర్టుల నిర్మాణం, నిర్వహణను ప్రభావితం చేసే సాంకేతిక, ఆర్థిక అంశాలను కన్సల్టెన్సీ సంస్థలు గుర్తించాలని పేర్కొంది. తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా విమానాశ్రయాల నిర్మాణానికి కాన్సెప్ట్ మాస్టర్ప్లాన్, ఫైనాన్షియల్ మోడల్, ప్రాజెక్ట్ స్ట్రక్చర్లను రెడీ చేయాలని తెలిపింది.

# కృష్ణానది నీరు సమృద్ధిగా వినియోగం

**(మొదటిపేజీ తరువాయి..)**
నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ (యూ.టి) ప్రమాదానికి గురైందని, దీనిని 14 కోట్ల 20 లక్షల రూపాయలతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి పునరుద్ధరణ చేశామని అన్నారు. రైతులకు సాగునీరు అందించడంతో పాటు రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి అందించామని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీ, 29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 18 నెలల కాలంలో 17 వేల 500 కోట్ల విద్యుత్ సబ్సిడీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ , రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.రైతు సంక్షేమ కార్యక్రమాల అమలు ద్వారా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, మన రాష్ట్రం అన్నపూర్ణగా, విత్తన భా%శీ%డాగారంగా తయారు చేయడం జరిగిందని, 65 శాతం ఆధారపడిన వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.కార్యక్రమంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న 2 లక్షల 53 వేల ఎకరాల నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేశామని అన్నారు. గత ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలో అనేక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, నాగార్జునసాగర్ ప్రధాన కాలువ, అనేక యూ.టి. లు కొట్టుకు పోయాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చేశామని తెలిపారు.ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని, క్రమ పద్ధతిలో 5 రోజులలో పూర్తి సామర్థ్యంతో నీటి విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో కృష్ణ బేసిన్ లో కర్ణాటక, మహారాష్ట్రలలో కురుస్తున్న కుంభవృష్టి వర్షాలతో ముందుగా శ్రీశైలం నాగార్జున సాగర్ రిజర్వాయర్లలో 15 రోజులు ముందుగానే వరద ప్రవాహాలు వచ్చాయని తెలిపారు. రైతును రాజు చేసేందుకు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఒకే విడతలో రైతు రుణమాఫీ పూర్తి చేసామని, గత ప్రభుత్వం 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే ప్రజా ప్రభుత్వం ఆ సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల విడుదల చేసిందని అన్నారు. వరి పంటను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తూ సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాళ్ కు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ

**(మొదటిపేజీ తరువాయి..)**
అనుమతులు, నీటి కేటాయింపులు, కొత్త ప్రాజెక్టుల సాధించడానికి పట్టుబట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు సీఎం సూచనలతో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాశారు. తెలంగాణకు సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, నీటి కేటాయింపులు, అనుమతులు, కృష్ణా, గోదావరి నదీ బేసిన్లలో సమస్యలపై కేంద్రం వెంటనే చొరవ చూపాలని లేఖలో పేర్కొన్నారు.

**బనకచర్ల ప్రాజెక్టుపై చర్చ**
ఇటీవలి కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల నడుమ బనకచర్ల ప్రాజెక్టుపై ఎక్కువగా చర్చ నడుస్తోంది. తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్? రావు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్? రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. అటు ఏపీ సీఎం చంద్రబాబు కేవలం సముద్రంలో కలిసే వరద నీటిని మాత్రమే వాడుకుంటామని చెబుతున్నారు. ఈ భేటీలో జల వివాదాలకు సంబంధించిన అంశాలన్నీ చర్చకు రానున్నట్లు సమాచారం.

# లోక్సభలో కొత్త అటెండెన్స్ వ్యవస్థ

**(మొదటిపేజీ తరువాయి..)**
చేయాలని యోచిస్తోంది. కేంద్ర బడ్జెట్లో ప్రకటించిన అంశాలను అమలు చేయడానికే ఈ వారం రోజుల వ్యవధిని పొడిగించినట్లు భావిస్తున్నారు.


**విపక్షాలు డిమాండ్స్ ఇవే**
మరోవైపు పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్?పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. అలాగే భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశాయి. ట్రంప్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య జరిగిన ఫోన్? సంభాషణను కూడా తెలపాలని పట్టుబట్టిన నేపథ్యంలోనే వర్షాకాల సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం ఉంది. అయితే 2025లో జనవరి 31వ తేదీ- ఏప్రిల్ 4వ తేదీ మధ్యలో రెండు దశల్లో బడ్జెట్ సమావేశాలు జరిగాయి.

# ఏపీ డిస్కంల 'గ్రేడింగ్' పడిపోయింది

● తెలంగాణ డిస్కంలదీ అదే తీరు

**టి మీడియా, జూలై 14, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కం) పనితీరు దిగజారింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి డిస్కంల ఆర్థిక పరిస్థితి, పనితీరును 15 అంశాల్లో కేంద్రం మదింపు చేసి, గ్రేడింగ్ ఇచ్చింది. ఏపీకి చెందిన సీపీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్ గత ఏడాది (2022-23) సాధించిన బి- కంటే దిగజారి 'సి' గ్రేడింగ్ సాధించాయి. ఈపీడీసీఎల్ 'ఎ' గ్రేడింగ్‌ను నిలబెట్టుకున్నా, గత ఏడాదితో పోలిస్తే మార్కులు తగ్గాయి. మూడు డిస్కంల పనితీరు దిగజారినట్లు కేంద్రం ఇచ్చిన గ్రేడింగ్‌లు స్పష్టం చేస్తున్నాయి. జగన్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలను విధ్వంసం చేసిందనడానికి ఇదే నిదర్శనం. తెలంగాణలో రెండు డిస్కంల పనితీరూ మరింతగా దిగజారినట్లు కేంద్రం నివేదికలో ప్రస్తావించింది.



**మార్కుల ఆధారంగా రేటింగ్స్**

దేశంలోని 63 డిస్కంలు గ్రేడింగ్ కోసం నివేదికలు అందించాయి. దీనికోసం 15 అంశాలను కేంద్రం మదింపు చేసి '13వ ఇంటిగ్రేటెడ్ రేటింగ్, ర్యాంకింగ్'లను ఇటీవల విడుదల చేసింది. ప్రధానంగా పంపిణీ వ్యయం, యూనిట్ విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం (ఏఆర్ఆర్) మధ్య వ్యత్యాసం, కార్పొరేట్ గవర్నెన్స్, సబ్సిడీలు పొందే వ్యవధితో పాటు పలు అంశాలను కేంద్రం పరిశీలించింది. ఈ ప్రక్రియకు నోడల్ ఏజెన్సీగా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ) వ్యవహరించింది. డిస్కంల పనితీరుకు గరిష్ఠంగా 100 మార్కులను కేటాయించి, అందులో అవి సాధించిన మార్కుల ఆధారంగా ఎం, ఎ, బి, బి-, సి, సి-, డి కేటగిరీలుగా రేటింగ్స్ ఇచ్చింది.మొదటి 10 స్థానాల్లో ఆ రాష్ట్రాలే : గతేడాది (2022-23)తో పోలిస్తే బిహార్ డిస్కంలూ పనితీరు మెరుగుపరచుకున్నాయి. అస్సాం, ఉత్తరాఖండ్‌తో పాటు మనకు పొరుగునే ఉన్న కర్ణాటక, కేరళ, తమిళనాడు సైతం గ్రేడింగ్ పెంచుకున్నాయి. మొదటి 10 స్థానాల్లో మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణాతో పాటు ఒడిశాలోని మూడు ప్రైవేటు డిస్కంలూ ఉండడం గమనార్హం.తెలంగాణదీ వెనుకబాటే: తెలంగాణకు చెందిన ఎన్‌పీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్‌లు గతేడాది కంటే దిగజారి 'సి-' గ్రేడ్‌కు పరిమితమయ్యాయి. వాటికి '1 స్టార్' రేటింగ్ మాత్రమే దక్కింది. ఎన్‌పీడీసీఎల్ గతేడాది 17.9 మార్కులతో 'సి' గ్రేడ్ సాధిస్తే, కేంద్రం తాజాగా విడుదల చేసిన గ్రేడింగ్‌లో 16.7 మార్కులతో 'సి-'కు పరిమితమైంది. ఎస్‌పీడీసీఎల్ గతేడాది 19.9 మార్కులతో 'సి' గ్రేడ్ సాధిస్తే.. ప్రస్తుతం 11.4 మార్కులతో 'సి-'కు దిగజారింది.

**మార్కులు, గ్రేడింగ్ ఇలా**

ఉన్నతమైన ఆర్థిక, కార్యాచరణ పనితీరు: 65-85 మార్కుల లోపు (ఏసీఎస్ ఏఆర్ఆర్ మధ్య వ్యత్యాసం 15 పైసల లోపు ఎ గ్రేడ్)సగటు కంటే తక్కువ ఆర్థిక, కార్యాచరణ పనితీరు: 15-35 మార్కుల లోపు (ఏసీఎస్ ఏఆర్ఆర్ మధ్య వ్యత్యాసం యూనిట్‌కు 1.25 కంటే తక్కువ ఉంటే సి గ్రేడ్)ఆర్థికంగా, ఇతరత్రా తక్కువ పనితీరు: 15 మార్కుల కంటే తక్కువ

**సర్వేలో గుర్తించిన ముఖ్య అంశాలు**

దేశవ్యాప్తంగా 16 డిస్కంలు రేటింగ్‌ను పెంచుకోగా, తెలుగు రాష్ట్రాలకు నుంచి ఒక్కటీ లేదు.11 డిస్కంల రేటింగ్ గతేడాదితో (2022-23) పోలిస్తే పడిపోయింది. తెలుగు రాష్ట్రాలకు చెందినాలుగు డిస్కంలు ఇందులో ఉన్నాయి.23 డిస్కంలు 10 విద్యుత్ శాఖలు పనితీరును మెరుగుపరుచుకున్నాయి. (గతేడాదితో పోలిస్తే 5%కు మించి మార్కులు సాధించాయి)



## కూలీలతో ముచ్చటించిన మంత్రి పొంగులేటి

● సమస్యలు చెప్పుకున్న రైతులు!

**టి మీడియా, జూలై 14,పాలేరు ప్రతినిధి :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎప్పుడూ ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీబిజీగా ఉండే ఆయన తన పర్యటనలో కాసేపు రైతులు, కూలీలతో ముచ్చటించారు. కాన్వాయ్ దిగి పంట పొలాల్లోకి వెళ్లారు. సాగు చేస్తున్న పెసర పంటను సందర్శించి, రైతులతో మాట్లాడారు.

పంటల పెంపకం, సాగు పరిస్థితులు, సాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరి నాటు కూలీలను కలసి, వారి జీవన స్థితిగతులపై ఆరాతీశారు. మహిళా కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు రోజువారీ వేతనాలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆయన వారిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పంట స్థితిగతుల పరిశీలనతో పాటు పల్లె జీవన వ్యవస్థపై అవగాహన పెంచుకునే ప్రయత్నం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు బంధు, వంటి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించడమే ముఖ్య లక్ష్యమని ఆయన తెలిపారు. ఇక స్వయంగా మంత్రి తమ దగ్గరకు వచ్చి మాట్లాడటంతో కూలీలు ఆనందం వ్యక్తం చేశారు.



## గోడ దూకి శ్మశానవాటికకు సీఎం

● ముఖ్యమంత్రినే అడ్డుకున్న పోలీసులు

**టి మీడియా, జూలై 14, జమ్ముకశ్మీర్:**

ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అమర వీరులకు నివాళులర్పించేందుకు గోడ దూకి వెళ్లడం చర్చనీయాంశమైంది. 1931 జులై 13న మహారాజా హరిసింగ్ దళాల చేతిలో చనిపోయిన కశ్మీర్ నిరసనకారులకు శ్రద్ధాంజలి ఘటించేందుకు శ్రీనగర్?లోని నక్ష్ బంద్ సాహిబ్?లోని మజార్ ఏ షుహాదా వద్దకు ఒమర్ వెళ్లగా, ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఒమర్ గోడదూకి వెళ్లి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ క్రమంలో బీజేపీ, జమ్ముకశ్మీర్ పోలీసులపై ఒమర్ అబ్దుల్లా తీవ్ర విమర్శలు గుప్పించారు.

**మేం ఎవరికి బానిసలం కాదు**

తాము ఎవరికీ బానిసలం కాదన్నారు ఒమర్ అబ్దుల్లా. శ్రీనగర్?లోని నక్ష్ బంద్ సాహిబ్?లోని మజార్ ఏ షుహాదాను సందర్శించకుండా ఏ చట్టం కింద తనను ఆపారో తనకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. తనను ఆపడానికి ప్రయత్నాలు చేసినప్పటికీ, అమరవీరుల సమాధుల వద్ద ప్రార్థనలు చేయగలిగానని తెలిపారు. నక్ష్ బంద్ సాహిబ్ స్మశానవాటికలో ప్రార్థనలు చేయాలని నిర్ణయించిన తర్వాత అందరినీ గృహ నిర్బంధంలో ఉంచారని ఆందోళన వ్యక్తం చేశారు. తన నివాసం వెలుపల బంకర్లను ఏర్పాటు చేశారని ఆరోపించారు. అందుకే తాను ఈరోజు సమాచారం లేకుండా అమరవీరుల స్మశానవాటికను సందర్శించానని చెప్పుకొచ్చారు.ఏ చట్టం కింద పోలీసులు నన్ను ఆపారో తెలుసుకోవాలని ఉంది. నిన్నే (జులై 12) ఆంక్షలు విధించారు. ఇది స్వేచ్ఛాయుత దేశం అని వారు అంటున్నారు. మమ్మల్ని బానిసలుగా భావిస్తున్నారు. మేము ఎవరికీ బానిసలం కాదు. జమ్ముకశ్మీర్ ప్రజలకు మాత్రమే మేము బానిసలం. వారు మమ్మల్ని ఆపడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. నన్ను నిర్బంధించడానికి ప్రయత్నించారు. మా జెండాను చింపివేయడానికి యత్నించారు. అయినా మేము అమరుల సమాధుల వద్ద ఫాతిహా పఠించాము. ఈ సమాధులు ఎల్లప్పుడూ ఇక్కడే ఉంటాయని వారు మర్చిపోయారు. జులై 13న మమ్మల్ని ఆపారు. కానీ వారు ఎంతకాలం మమ్మల్ని ఆపగలరు. మేము ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇక్కడకు వచ్చి అమరవీరులను స్మరించుకుంటాము" అని ఒమర్ వ్యాఖ్యానించారు.

# రూ.66కు బదులు రూ.215

● ఇసుకను తవ్వేసి అమ్ముకుంటున్నారు

**టి మీడియా, జూలై 14, హైదరాబాద్ బ్యూరో**

కృష్ణా నదిలో పంటు నడిపేందుకు వీలుగా ఇసుకను తవ్వి దాన్ని టన్ను రూ.66కే విక్రయిస్తామంటూ ప్రభుత్వ అనుమతులు తీసుకున్న సంస్థ అనూహ్యంగా జిల్లా అధికారుల నుంచి రూ.215 చొప్పున అమ్ముకునేలా ఆదేశాలు తెచ్చుకుంది. తద్వారా భారీగా లబ్ధి పొందుతోంది. దీని వెనక పెద్ద కథే ఉన్నట్లు తెలుస్తోంది.

**రూ.66కి ఇవ్వాల్సింది రూ.215 కి విక్రయం**

కృష్ణా గోదావరి వాటర్‌వేస్ అనే సంస్థ ఎన్టీఆర్ జిల్లాలో ఇబ్రహీంపట్నం నుంచి గుంటూరు జిల్లాలో వైకుంఠపురం వరకు డ్రెడ్జింగ్ ద్వారా ఇసుక తవ్వకాలకు గతంలో ఇండియన్ వాటర్‌వేస్‌కు దరఖాస్తు చేసుకుంది. పంటు నడిపేందుకు నదిలో మేటవేసిన ఇసుకను డ్రెడ్జింగ్ చేసి తీస్తామని అభ్యర్థించింది. ఈ దస్త్రాన్ని జలవనరులశాఖ, గనులశాఖ గత ఏడాది జులైలో పరిశీలించాయి. అనంతరం ఆ సంస్థకు ఇసుక తవ్వకాలకు అనుమతిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో ఇచ్చిన ఆదేశాల్లో అక్కడ తవ్వితీసిన ఇసుక టన్ను రూ.66 కు విక్రయించాలని స్పష్టంగా పేర్కొంది.అయితే ప్రభుత్వం నుంచి ఆదేశాలొచ్చాక కృష్ణా గోదావరి



వాటర్‌వేస్ సంస్థ గుంటూరు జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్‌సీ) నుంచి క్లియరెన్స్ పొందే సమయంలో తెరవెనుక మంత్రాంగాన్ని నడిపింది. రాజకీయ ఒత్తిళ్లు తీసుకొచ్చి టన్ను రూ.215కు విక్రయించుకునేందుకు గుంటూరు డీఎల్ఎస్‌సీ ఆదేశాలిచ్చేలా చూసింది. దాంతో ఈ ఏడాది మార్చి మూడో వారం నుంచి వచ్చే సంవత్సరం జనవరి నెలాఖరులోపు దాదాపు 7.70 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వుకుని విక్రయించుకునేందుకు అనుమతులిస్తూ డీఎల్ఎస్‌సీ ఆదేశాలను జారీ చేసింది.అడ్డగోలుగా రూ.11.47 కోట్లు: టన్ను ఇసుకను రూ.66 చొప్పున విక్రయిస్తే ఆ సంస్థకు రూ.5.08 కోట్ల ఆదాయం వచ్చేది. రూ.215 ధరతో అమ్ముకునేందుకు అవకాశం ఇవ్వడంతో ఏకంగా రూ.16.55 కోట్లు వెనకేసుకునే అవకాశం కల్పించింది. అంటే అదనంగా రూ.11.47 కోట్లు మిగిలేలా చూసుకుంది. గుంటూరుకు చెందిన ఓ వ్యక్తి ఆధ్వర్యంలోనే ఈ ఇసుక దందా నడుస్తోంది. నిబంధనల ప్రకారం నదిలో పంటు నడిపేందుకు అడ్డుగా వచ్చే ఇసుకను డ్రెడ్జింగ్ ద్వారా తీసి ఒడ్డున వేయాలి. దీన్ని డీఎల్ఎస్‌సీ గనులశాఖ ద్వారా విక్రయిస్తుంది. ఆ డబ్బు గనులశాఖకు చేరాలి. లేకపోతే ఉచితంగా ఇసుక సరఫరా చేయొచ్చు. 2018లో ఇదే విధానం పాటించారు. కానీ ఈ సారి అందుకు విరుద్ధంగా ఆదేశాలివ్వడం గమనార్హం.బిల్లులూ ఇవ్వరు, అధిక లోడింగ్: కృష్ణా గోదావరి వాటర్‌వేస్ సంస్థ తుళ్లూరు మండలం లింగాయపాలెం 1, 2, బోరుపాలెం వద్ద డ్రెడ్జింగ్ ఇసుక తెచ్చి నిల్వచేసి మరీ అమ్ముతోంది. దీనికితోడు వాటికి సరైన బిల్లులు సైతం ఇవ్వడం లేదు. 18-20 టన్నులకు బదులు ఏకంగా 30-35 టన్నుల వరకూ ఇసుకను లోడ్ చేస్తున్నారు. మొత్తం లోడ్‌చేసిన ఇసుకకు బిల్లు కావాలని ఎవరైనా లారీ యజమానులు అడిగితే అదనంగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అసలు నిత్యం ఎంత ఇసుక తవ్వుతున్నారు? ఎంత విక్రయిస్తున్నారనేది పక్కా లెక్కలు లేకుండా అడ్డగోలుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. నావిగేషన్ ఛానల్‌కు అనుగుణంగా తవ్వకాలు చేయాల్సి ఉన్నప్పటికీ, ఇష్టానుసారం ఇసుక తవ్వేస్తోంది.



## ఓరి తిరుమలరావు

● సర్వేయర్ హత్య కేసులో కొత్త విషయాలు

**టి మీడియా, జూలై 14,జోగులాంబ గద్వాల్ :**

సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసులో నిందితులు దొరికారు. వారిని రిమాండ్‌కు తరలించారు. కానీ హత్య కుట్రలో అనేక మిస్టరీలు, చిక్కుముడులు అలానే ఉండిపోయాయి. అయితే నిందితుల కస్టోడియల్ విచారణలో అనేక ప్రశ్నలకు సమాధానం వెతుకుతున్నారు జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీసులు. ఈ క్రమంలో మరోసారి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బాహ్యప్రపంచానికి తెలియని అనేక అంశాలు ఒక్కొక్కటిగా బహిర్గతం అవుతున్నాయి. అంతేకాదు%ొ% అన్న నన్నెందుకు చంపుతున్నారన్నా%ొ% నేనేం తప్పు చేశాను అని వేడుకున్నా.. జాలి లేకుండా సుఫారీ గ్యాంగ్ తేజేశ్వర్‌ను అంతమొందిచింది. గత నెల 17న సంచలనం సృష్టించిన జోగులాంబ గద్వాల్ జిల్లాకు చెందిన ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఆది నుంచి అనేక మలుపులు, మిస్టరీలతో సాగిన ఈ కేసులో కట్టుకున్న భార్య ఐశ్వర్య, ఆమె ప్రియుడు తిరుమల్ రావులే సుఫారీ గ్యాంగ్ తో హత్య చేయించినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఘటనకు సంబంధించిన నిందితులందరీని అరెస్టు చేసి ఇప్పటికే రిమాండ్‌కు తరలించారు. అయితే తేజేశ్వర్ హత్య కేసును సీరియస్‌గా తీసుకున్న జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీసులు కుట్ర మొత్తం చేధించే పనిలో పడ్డారు. తేజేశ్వర్ హత్య కేసులో నిందితుల కస్టడీ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రిమాండ్ అనంతరం %ూ%1 తిరుమల రావు, %ూ%3 నాగేష్, %ూ%4 పరశురామ్, %ూ%5 రాజు లను నాలుగు రోజుల పాటు కస్టడీలో తీసుకొని పోలీసులు విచారించారు. తేజేశ్వర్ హత్య కేసులో ప్రధాన సూత్రధారి తిరుమల్ రావు, ప్రియురాలు ఐశ్వర్య కీలక పాత్ర పోషించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. తాను అనుభవించిన మహిళ ఇంకేవరికి దక్కకూడదన్న ఉద్దేశ్యంతోనే తేజేశ్వర్‌ను తిరుమల్ రావు హత్య చేయించినట్లు విచారణలో తెలిపినట్లు పోలీసులు తెలిపారు. ఇందుకోసం పెళ్లి నాటి నుంచి పక్కా ప్రణాళికతోనే హత్య స్కెచ్‌ను అమలు చేశారు నిందితులు. పెళ్లైన నెల రోజుల వ్యవధిలోనే ఐశ్వర్య భర్త తేజేశ్వర్‌ను హత్య చేయాలని కుట్రకు తెర లేపారు. ఇందుకోసం నెల రోజుల పాటు తేజేశ్వర్‌తో శారీరకంగా కలవకుండా ఉండాలని ఐశ్వర్యను ఒప్పించాడు తిరుమల్ రావు. అయితే మే 17న తేజేశ్వర్, ఐశ్వర్య వివాహం జరగ్గా%ొ% జూన్ 13వ తేదీనే హత్య చేయాలని ప్లాన్ అమలు చేశారు. సుఫారీ గ్యాంగ్ తేజేశ్వర్ కు ఫోన్ చేసి భూములు ఉన్నాయి సర్వే చేయాలని ఫోన్ చేశారు. అయితే తేజేశ్వర్ తన మిత్రుడు కిశోర్‌తో రావడంతో 13వ తేదీన హత్య ప్లాన్ విఫలమైంది. దీంతో జూన్ 17న ఎట్టకేలకు తేజేశ్వర్‌ను ఒంటరిగా రప్పించి%ొ% కిడ్నాప్ చేసి అనంతరం కారులోనే హత్య చేశారు. అన్నా%ొ% నన్నెందుకు చంపుతున్నారు%ొ% నేనేం తప్పు చేశానని వేడుకున్నా.. నిందితులు నాగేశ్, రాజు, పరుశరామ్ లు కనికరించలేదు%ొ% అత్యంత కిరాతకంగా తేజేశ్వర్ గొంతుకోసి హత్య చేశారు.

**వాయిస్ చేంజర్ డివైస్‌తో మహిళ గొంతులో మాటలు:**

ఇక ఐశ్వర్యకు పెళ్లైనా.. ప్రతిరోజు నిత్యం ఫోన్‌లో టచ్ లోనే ఉన్నాడు తిరుమల్ రావు. ఈ క్రమంలో ఐశ్వర్య భర్త తేజేశ్వర్, అత్త, మామలకు ఎలాంటి అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డాడు. వాయిస్ చేంజర్ డివైస్ ఉపయోగించి మహిళ గొంతుతో నిత్యం ఐశ్వర్యతో మాట్లాడుతూ తేజేశ్వర్ మూమెంట్, హత్య ప్లాన్‌ను అమలు చేశారు. ఈ విషయాన్ని కస్టడీలో తిరుమల్ రావు చెప్పడంతో ఆయన ఆఫీసులో వాయిస్ ఛేంజర్ డివైస్‌ను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. ఇక త్వరలోనే మరోసారి తిరుమల్ రావుతో పాటు ఐశ్వర్య లను కస్టడీలోకి తీసుకోనున్నారు పోలీసులు.



## కుమార్తె పెళ్లికి రాహుల్ గాంధీని ఆహ్వానించిన జగ్గారెడ్డి

**టి మీడియా, జూలై 14, ఢిల్లీ:**

తెలంగాణ రాజకీయాల్లో యాక్టివ్ పాత్ర పోషిస్తున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఇంట పెళ్లి సందడి సన్నాహాలు మొదలయ్యాయి. ఆయన కుమార్తె జయారెడ్డి వివాహం గుణచైతన్యరెడ్డితో ఆగస్టు 7న సంగారెడ్డిలో అంగరంగ వైభవంగా జరగబోతోంది. అన్ని వర్గాల నుంచి తరలివచ్చే అతిథులతో ఈ వేడుక ఓ గ్రాండ్ సెలబ్రేషన్ కానుంది.ఈ నేపథ్యంలో జగ్గారెడ్డి కుటుంబ సమేతంగా ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు. కుమార్తె వివాహానికి హాజరుకావాలని ఆహ్వానం అందజేశారు. గాంధీ కుటుంబానికి దగ్గరిగా మెలిగే నేతగా జగ్గారెడ్డికి పేరున్న నేపథ్యంలో.. రాహుల్‌గాంధీ ఈ వేడుకకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.జగ్గారెడ్డి సతీమణి నిర్మల ప్రస్తుతం తెలంగాణ పరిశ్రమల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (%ు+××జ%) చైర్‌పర్సన్‌గా ఉన్నారు. జగ్గారెడ్డి ఇంట వివాహ వేడుకకు రాజకీయ, సామాజిక, పారిశ్రామిక రంగాల ప్రముఖులు హాజరయ్యే అవకాశముంది. వివాహం సంగారెడ్డి రామ్‌నగర్ ప్రాంతంలోని రామ్ మందిర్ ప్రాంగణంలో నిర్వహించనున్నారు.

## తల్లిని చెట్టుకు కట్టేసి కొట్టారంటూ

● ఫేక్ వీడియోతో ప్రచారం

**టి మీడియా, జూలై 14,కుప్పం :**



సింపతీ పొందేందుకు ఓ వ్యక్తి చేసిన ప్రయత్నం బెడిసికొట్టి అతనిపై కేసు నమోదు చేసే వరకు వెళ్లింది. భూ తగాదాల కారణంగా అవతలి వర్గం వారు తన తల్లిని చెట్టుకు కట్టేసినట్టు వీడియో క్రియేట్ చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమెదు చేశారు. వీడియో తీసేందుకు సహకరించిన వ్యక్తులపై కూడా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. కుప్పం పోలీసుల కథనం ప్రకారం..శాంతిపురం మండలం కర్లగట్ట తమ్మిగాని పల్లికి చెందిన మునెప్ప అనే వ్యక్తికి గంగమ్మ, మునెమ్మ అనే ఇద్దరు భార్యలు ఉన్నారు. అయితే ఈనెల 5న మునెప్ప అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఆదివారం ఆయనకు కర్మక్రియలు పూర్తి చేశారు.అయితే ఈ ప్రక్రియ పూర్తైన వెంటనే మునెప్ప కుటుంబ సభ్యుల మధ్య భూ తగాదాలు మొదలయ్యాయి. మునెప్ప ఇద్దరి భార్యల పిల్లలు ఎవరికి వారు తండ్రి ఆస్తిని కొట్టేసేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో మునెప్ప రెండో భార్య మునెమ్మ కొడుకు మంజునాథ్‌ను ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నించిన మొదటి భార్య గంగమ్మ కొడుకు సురేష్ ఓ ప్లాన్ వేశాడు. తన తల్లి గంగమ్మను పిన్నమ్మ కొడుకు మంజునాథ్ స్తంభానికి కట్టేసి కొట్టాడని ప్రచారం చేసి సింపతీ పొందాలనుకున్నాడు. అనుకున్న ప్లాన్ ప్రకారం తన తల్లిని చెట్టుకు కట్టేసి ఓ వీడియో క్రియేట్ చేశాడు. దాన్ని సోసల్ మీడియాలో అప్‌లోడ్ చేసి వైరల్ చేయించాడు. ఈ నిందను మంజునాథ్ మీద నెట్టాడు. దీన్ని గమనించిన మంజునాథ్ పోలీసులను ఆశ్రయించాడు.అయితే వీడియోను పరిశీలించిన పోలీసులు అది క్రియేట్ చేసిన వీడియోగా గుర్తించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో అవాస్తవమని పోలీసులు తేల్చడంతో సురేష్ అసలు బండారం బయటపడింది. వీడియో తీసి తప్పుడు ప్రచారం చేసిన సురేష్ పై కేసు నమోదు చేయాలని కుప్పం డీఎస్పీ పార్థసారథి ఆదేశించారు. వీడియో తీసేందుకు ప్రోత్సహించిన వారిపైనా కేసులు నమోదు చేస్తామన్నారు. సీఎం నియోజకవర్గంలో అలజడి సృష్టించేందుకు ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## శ్రీశైలం జలాశయానికి ఒక్కసారిగా తగ్గిన వరద

● నీటిమట్టం 883 అడుగులు

**టి మీడియా, జూలై 14,శ్రీశైలం:**

జలాశయానికి వరద ప్రవాహం ఒక్కసారిగా తగ్గిపోయింది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద తగ్గుముఖం పట్టటంతో శ్రీశైలంకు ఇన్‌ఫ్లో తగ్గుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి 68,856 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయానికి చేరుతున్నాయి. శ్రీశైలం ఔట్‌ఫ్లో లక్షా15వేల662 క్యూసెక్కులుగా అధికారులు వెల్లడించారు.పోతిరెడ్డిపాడు నుంచి 20వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 33,144 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఒక స్పిల్ వే గేటు ఎత్తి 27,203 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 205 టీఎంసీలుగా నమోదైంది.సాగునీటి కాలువకు గండి : మరోవైపు శ్రీకాకుళం జిల్లా వంశధార గొట్టా బ్యారేజీ నుంచి ఎడమ కాలువ ద్వారా విడుదలయ్యే సాగునీటి కాలువకు గండి పడింది. దీంతో నీరు సమీపంలోని పంట పొలాల్లోకి ప్రవహిస్తోంది. సాగు నీరు వృథా అవుతుండటంతో అధికారులు ఎడమ కాలువ గేట్లు మూసివేశారు. కాలువ గండిని పూడ్చేందుకు చర్యలు చేపట్టారు.

**ఎప్పుడూలేని విధంగా**

అయితే సాధారణంగా ఆగస్టు ఆఖరు నాటికి లేదంటే సెప్టెంబరులో గానీ శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తుతుంటారు. ఈ ఏడాది ఎగువన జూన్ నుంచి వర్షాలు సమృద్ధిగా కురవడంతో వరద ప్రవాహం భారీగా ఉంది. జూన్ 1 నుంచి ప్రారంభమైన నీటి సంవత్సరంలో జులై 5 వరకు శ్రీశైలం జలాశయంలోకి 125 టీఎంసీల ప్రవాహం వచ్చింది. గత 15 ఏళ్ల సగటు ఈ కాలవ్యవధికి 12.26 టీఎంసీలే. దాంతో ఎప్పుడూ లేనట్లు జులై తొలి వారంలోనే శ్రీశైలం నీటిని విడుదల చేశారు. గతేడాది జులై 30న గేట్లు ఎత్తగా, ప్రస్తుతం దానికి మూడు వారాల ముందే జులై 8న గేట్లు ఎత్తటం విశేషం. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ దిగువకు ప్రవహించే అద్భుతమైన దృశ్యాలను చూసేందుకు ఏటా వేల మంది వస్తుంటారు. కానీ ఈసారి జులై మొదట్లోనే గేట్లు ఎత్తడంతో పర్యాటకులు పెద్దసంఖ్యలో వచ్చారు.

**రాయలసీమ రతనాల సీమ**

జులై 8న శ్రీశైలంలో పర్యటించిన సీఎం చంద్రబాబు కృష్ణమ్మకు జలహారతిఇచ్చి జలాశయం గేట్లను ఎత్తి సాగర్?కు నీటిని విడుదల చేశారు. తన జీవితంలో ఆరోజు చాలా సంతోషకరమైన రోజు అని చంద్రబాబు పేర్కొన్నారు. జులై తొలివారంలోనే శ్రీశైలం నిండటం శుభపరిణామమని తెలిపారు. పైనుంచి వచ్చిన జలాలతో ప్రాజెక్టు నిండుగా ఉందన్నారు. శ్రీశైలం మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించానని రాయలసీమ రతనాల సీమ కావాలని ఆయణ్ని ప్రార్థించినట్లు చెప్పారు. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుందని వెల్లడించారు. జలాలే మన సంపద వాటితోనే రైతుల కష్టాలు తీరతాయని సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలని ముఖ్యమంత్రి అభివర్ణించారు.

## డాక్టర్‌పై మనసు పడిన ఇన్‌ఫ్లుయెన్సర్

● డాక్టర్ ప్రత్యూష ఆత్మహత్య

**టి మీడియా, జూలై 14, వరంగల్ బ్యూరో:**



రీల్స్ కలిపిన ప్రేమ పండంటి కాపురంలో చిచ్చు రేపింది. తన భర్త పరాయి యువతితో ప్రేమాయణం సాగించడం భరించలేని భార్య బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన తెలంగాణలోని వరంగల్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.. కేసు వివరాల్లోకి వెళ్తే.. వరంగల్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో డాక్టర్ ప్రత్యూష పని చేస్తోంది.. ఈ క్రమంలో హసన్‌పర్తిలోని తన నివాసంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తన భర్త వేరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే అనుమానంతో యువడాక్టర్ ప్రత్యూష ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొంటున్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో భర్త సృజన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎంజీఎం ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

**వివరాల ప్రకారం..**

ప్రత్యూష.. సృజన్ భార్యభర్తలు.. ఇద్దరు డాక్టర్లే.. నగరంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో సృజన్ కార్డియాలజీ డాక్టర్‌గా పని చేస్తున్నారు. మరో ఆస్పత్రిలో ప్రత్యూష డెంటిస్ట్‌గా పని చేస్తోంది. ఈ క్రమంలో.. ఇద్దరు వైద్యుల సంసారంలోకి ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తూ పాపులారిటీ సంపాదించుకున్న ఓ యువతి ఎంట్రీ అయింది.. ఆమెతో సృజన్ ప్రేమ వ్యవహారమే ప్రత్యూష మరణానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు.సోషల్ మీడియాలో రీల్స్ చేసే ఓ అమ్మాయి డాక్టర్ సృజన్‌ను ఇంటర్వ్యూ చేసింది. వాటిని రీల్స్‌గా చేసి ప్రమోట్ చేసింది. ఈ క్రమంలో సృజన్, ఆ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ మధ్య పరిచయం ప్రేమగా మారింది. ఈ వ్యవహారం తెలిసి ప్రత్యూష భర్తను నిలదీసింది. ఇదే విషయమై ఇద్దరి మధ్య గొడవలు జరగడంతో పెద్దలు సర్దిచెబుతూ వచ్చారు. అయినా సృజన్‌లో మార్పు రాకపోవడంతో ప్రత్యూష ఆత్మహత్యకు పాల్పడిందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. తమ బిడ్డ మరణానికి కారణమైన సృజన్‌ను, యువతిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.